రాజకీయాల్లో విశ్వసనీయత కొరవడుతోంది

★ హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: దేశ రాజకీయాల్లో విశ్వసనీయత కొరవడుతోందని హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండటం లేదన్నారు. ఇక్కడ శనివారం ఎఫ్ఐసీసీఐ ఏర్పాటు చేసిన యంగ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, అబద్ధాలు చెప్పకపోతే రాజకీయ నాయకులకు మనుగడ ఉండదన్నది సాధారణ అభిప్రాయమన్నారు. తాను లక్నో నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నానని, ఎన్నికల ప్రచారంలో తానెప్పుడూ వాగ్దానాలు చేయలేదన్నారు. కానీ ప్రజలకు అవసరమైన పనులు చేయడానికి యత్నిస్తానన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ తాను తెలిసి అబద్ధాలు చెప్పనన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని, వారికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రోత్సాహం కల్పిస్తున్నదన్నారు. తాను భాజపా అధ్యక్షుడిగా ఉండగా మహిళలకు గ్రామస్థాయినుంచి, జాతీయ స్థాయి వరకు పార్టీలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని తలపోసి, వెంటనే ఆమేరకు పార్టీ రాజ్యాంగంలో మార్పులు తీసుకొచ్చానన్నారు. ఈవిధంగా పార్టీ రాజ్యాంగంలో మార్పు చేసినమొట్టమొదటి పార్టీ భాజపా మాత్రమేనన్నారు. పోలీసు దళాల్లో 33 శాతం మహిళలకు రిజర్వ్ చేయాలని ఆయన వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

హ్యాకింగ్‌కు గురైన రక్షణశాఖ వెబ్‌సైట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: రక్షణశాఖకు చెందిన వెబ్‌సైట్ హ్యాక్ అయింది. దీన్ని పునరుద్ధరించేందుకు యత్నాలు జరుగుతున్నాయని, అధికార్లు తెలిపారు. ఇందులో చైనా అక్షరాలు కనిపిస్తున్నందువల్ల, చైనీయులు ఈ హ్యాకింగ్‌కు పాల్పడి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఈ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించడానికి యత్నిస్తోందని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ప్రతిష్ట దిగజార్చారు

★ ప్రజాస్వామ్యం గొంతు నులిమిన కాంగ్రెస్

★ ఈనెల 12న బీజేపీ ఎంపీల నిరసన ★ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: తన అనుచిత ప్రవర్తన ద్వారా పార్లమెంటరీ ప్రక్రియను కాంగ్రెస్ మరింత దిగజార్చిందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు సృష్టించిన ప్రతిష్టంభనకు నిరసనగా ఈనెల 12న బీజేపీ ఎంపీలు ధర్నా చేస్తారని ఆయన ప్రకటించారు. సగానికి పైగా బడ్జెట్ సమావేశాలు ఎంపీల ఆదోళనలతో తుడిచిపెట్టుకుపోయిన సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇక్కడ బీజేపీ ఎంపీలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన కాంగ్రెస్‌నే లక్ష్యంగా చేసుకుని తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. గత నాలుగేళ్లుగా తమ ప్రభుత్వం చేపట్టిన ఏడు సంక్షేమ పథకాలను అలాగే వాటి అమలువల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరిస్తూ దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ ఎంపీలు, మంత్రులకు ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు అత్యధిక సంఖ్యలోవున్న గ్రామాలపైనే దృష్టిపెట్టి ఈ సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఎప్పటికప్పుడు బలపడుతూ వస్తోందని స్పష్టం చేసిన మోదీ, దీన్ని తట్టుకోలేకే విచ్ఛిన్నకర ప్రతికూల రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలను కాంగ్రెస్ స్తంభించపచేసిందని, ఆ విధంగా ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమే కాకుండా ప్రజలిచ్చిన తీర్పును ఖాతరు చేయాలేదని మోదీ తెలిపారు.

పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తాను మాట్లాడినప్పుడు కూడా ప్రతిపక్ష ఎంపీలు తనను చుట్టుముట్టిన ఉదంతాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ప్రధాని మాట్లాడుతున్నపుడు ఆ రకంగా అవరోధం కలిగించడం అన్నది దేశ పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ లేనిదేనన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రతిపక్షాలకు ఎలాంటి ఆయుధమూ లేకపోవడం వల్లే పార్లమెంట్ కార్యక్రమాలను స్తంభింపచేయడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. ఈపార్టీల అసలు ఉద్దేశాలు, స్వరూపాన్ని ఎండగట్టాలని బీజేపీ ఎంపీలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల తీరుకు నిరసనగా ఈనెల 12న బీజేపీ ఎంపీలంతా నిరసన చేపడతారని పునరుద్ఘాటించిన మోదీ 'మా పార్టీ సామాజిక సంక్షేమానికి, సమైక్యతకు పాటుపడుతోంది. కాని ప్రతిపక్షాలు సమాజాన్ని ముక్కలు చేయడమే పనిగా పెట్టుకున్నాయి' అన్నారు. జ్యోతిబాపు పూలే జయంతిని సమతా దివస్‌గా ఈనెల 11న తాము పాటిస్తామని మోదీ తెలిపారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను మరింతగా చాటిచెప్పు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలను కోరారు. దేశంలో దళితుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని, ఇందుకోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఓపక్క ప్రతిపక్షాలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు దళిత వ్యతిరేకం అంటూ తమ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోందని పేర్కొన్న మోదీ, వాటి బూటకపు నైజాన్ని బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం చేపట్టిన ఏడు సంక్షేమ కార్యక్రమాలను వెనుకబడిన ప్రాంతాల్లోనూ, దళిత జనాభా అధికంగావున్న ప్రాంతాల్లో ప్రచారం చేయాలని ఎంపీలకు స్పష్టం చేశారు. దేశంలో 20,840 గ్రామాల్లో 50శాతానికి పైగా ఎస్సీ ఎస్టీ జనాభా ఉందని, ఈ ప్రాంతాల పైనే దృష్టిపెట్టి జనధన్ యోజన, ఉజ్వల్ యోజన సహా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని ఎంపీలను కోరారు.



బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత అద్వానీతో ముచ్చటిస్తున్న ప్రధాని మోదీ

పార్లమెంట్ ఉభయ సభలు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: దాదాపు నెల రోజుల పాటు గొడవ, గందరగోళం, పరస్పరారోపణల మూలంగా పూర్తిగా స్తంభించిపోయిన పార్లమెంటు బడ్జెట్ రెండో విడత సమావేశాలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలోని రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సిఫార్స్ మేరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను రాష్ట్రపతి కోవింద్ ప్రొరోగ్ చేశారు. ప్రత్యేక హోదా, కావేరీ బోర్డు ఏర్పాటు వివాదానికి బడ్జెట్ రెండో విడత సమావేశాలు బలైపోయాయి. పార్లమెంటు సభ్యులు దేశ సమస్యలపై దృష్టి సారించకుండా స్థానిక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని స్పీకర్ సుమిత్రా మహాజన్ పరోక్షంగా విమర్శించారు. పెద్దల సభ అవసరం లేదనే అభిప్రాయాలను ఈ గొడవలు బలపరుస్తున్నాయని రాజ్యసభ చైర్మన్ వెంకయ్యానాయుడు హెచ్చరించారు. లోకసభ, రాజ్యసభ శుక్రవారం కూడా ప్రతిపక్షం ప్లకార్డుల ప్రదర్శన, నినాదాల గందరగోళం మూలంగా ముందు నిర్ణయించిన కార్యక్రమాలను చేపట్టలేకపోయాయి. అన్నా డీఎంకే సభ్యుల గొడవ మూలంగా అవిశ్వాస తీర్మానాలు కూడా చర్చకు రాలేదు. బడ్జెట్ రెండో విడత సమావేశాలు మార్చ్ 5న ప్రారంభమై నేటితో ముగిశాయి. స్పీకర్ సుమిత్రా మహాజన్ శుక్రవారం ఉదయం పదకొండు గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే పోడియంను చుట్టుముట్టిన అన్నా డీఎంకే సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు ప్రారంభించారు.

టీడీపీ, వైకాపా ఎంపీల నిరసన

ఆంధ్రభూమి ప్రతినిధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: ఏపీకి ప్రత్యేకహోదా ఇవ్వడంతో పాటు, విభజన హామీలను అమలు చేయాలంటూ టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎంపీలు శుక్రవారం కూడా పార్లమెంట్ అవరణలో తమ నిరసన ఉద్యమాన్ని కొనసాగించారు. కేంద్రం బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఏపీకి చెందిన టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు అలాగే కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు పార్లమెంట్ అవరణలో ప్రతిరోజు ఏదో ఒక రూపంలో తమ నిరసనను తెలియజేస్తునే ఉన్నారు. పార్లమెంట్‌లో గాంధీ విగ్రహం వద్ద టీడీపీ ఎంపీలు ప్లకార్డులు చేతబట్టి ఏపీకి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీ మాగంటి బాబు తన నివాసం నుంచి పార్లమెంట్‌కు వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో నిరసన తెలుపుతున్న ఎంపీ శివప్రసాద్ శుక్రవారం నాడు పార్లమెంట్‌లో విశ్వామిత్రుడు వేషధారణలో ఆందోళన వ్యక్తం చేశారు.

వైఎస్ఆర్‌సీపీ ఎంపీల నిరసన

ఏపీకి న్యాయం చేయాలని కోరుతూ వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద తమ నిరసనను కొనసాగించారు. ఏపీకి ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేయాలని ప్లకార్డులను పదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలలో ఆ పార్టీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వై.వి. సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, వరప్రసాద్, అవినాష్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరో రోజూ జైల్లోనే..

★ ఆందోళనగా కనిపించిన సల్మాన్

★ బెయిల్‌పై నేడు విచారణ

జోధ్‌పూర్, ఏప్రిల్ 6: బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ తొలిరోజు జైలు జీవితం స్థిమితం లేకుండా గడిచింది. ఆయన జైలు గదిలో చాలా ఆందోళనగా, ఉద్వేగంగా కనిపించారు. 1998లో జరిగిన కృష్ణ జింక వేట కేసులో ఐదేళ్ల జైలు శిక్షకు గురైన సల్మాన్‌ను జోధ్‌పూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. మామూలు ఖైదీల మాదిరిగానే సల్మాన్‌ను చూస్తున్నామని, ఎలాంటి ప్రత్యేక సదుపాయాలనుగాని, ఏర్పాట్లుగాని చేయలేదని జైలు అధికారులు తెలిపారు. సల్మాన్ బెయిల్‌పై విచారణను కోర్టు శనివారానికి వాయిదా వేయడంతో ఈ ఖైదీ నెంబర్ 106 మరో రోజు జైల్లోనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం ఉదయం సల్మాన్ కోరిక మేరకు హిందీ వార్తాపత్రికలను అందించామని డీఐజీ విక్రమ్‌సింగ్ తెలిపారు. కాగా సల్మాన్‌తో అనేక చిత్రాల్లో నటించిన నటి ప్రీతి జింటా జైల్లో ఆయనను కలుసుకున్నారు. తొలిరోజు జైల్లోకి ప్రవేశించినపుడు సల్మాన్‌కు హైబీపీ ఉందని, తరువాత అది అదుపులోకి వచ్చిందని వైద్యులు తెలిపారు. ఎప్పుడైతే తనకు ఐదేళ్ల శిక్ష వేసి జైలుకు తరలించారో సల్మాన్ చాలా ఆందోళన, ఉద్వేగంగా బారక్స్ వెలుపల అటూ ఇటూ తిరుగుతూ కనిపించాడని, అది గమనించిన జైలు అధికారులు లోపలికి వెళ్లాలని ఆదేశించినట్టు తెలిసింది. జైలు గదిలో సల్మాన్‌కు మామూలు చెక్క మంచం, ఓ రగ్గు, సెల్‌లో కూలర్ సమకూర్చామని డీఐజీ విక్రమ్‌సింగ్ మీడియాకు తెలిపారు.

'అయోధ్య' కేసును బదిలీ చేయండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: ముస్లింలలో బహుభార్యాత్వం కంటే, రామజన్మ భూమి చాలా ముఖ్యమైన అంశమని, అందువల్ల దీన్ని విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలంటూ, ముస్లింల తరపున వాదిస్తున్న న్యాయవాది రాజీవ్ ధావన్, సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

ఫారం-ఎ

బహిరంగ ప్రకటన

(2016 ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకర్పట్సీ బోర్డు ఆఫ్ ఇండియా
కార్పొరేట్ వ్యక్తుల కోసం ఇన్‌సాల్వెన్సీ తీర్మానం ప్రాసెస్)
నియమావళులలోని నియమావళి 6 కింద)

ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్ల శ్రద్ధకోసం

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ పేరు:	ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ అప్పుదారు స్థాపించిన తేది	19 జనవరి, 2007
3.	కార్పొరేట్ అప్పుదారు ఏ అధికారి కింద స్థాపించారు/నమోదుచేసారు	కంపెనీల రిజిస్ట్రార్, హైదరాబాద్
4.	కార్పొరేట్ అప్పుదారు యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబరు/లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నంబరు	CIN: U40105TG2007PTC058753
5.	కార్పొరేట్ అప్పుదారు యొక్క అసలు కార్యాలయం (ఏదైనా) మరియు నమోదిత కార్యాలయ చిరునామా	నమోదిత కార్యాలయం: ఇంటి నెం.7-1-50, ఫ్లాట్ నెం.203, మైనేని అపార్ట్‌మెంట్స్, ధరంకరంరోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, ఇండియా
6.	కార్పొరేట్ అప్పుదారుకు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభించిన తేది:	3 ఏప్రిల్, 2018 (CP(IB)No.22/7/HDB/2018 మరియు CP(IB)No.23/7/HDB/2018 లో 3 ఏప్రిల్ 2018న తేదీగల ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వు ప్రకారం)
7.	ఇన్‌సాల్వెన్సీ తీర్మానం విధానంలో మూసివేత యొక్క అంచనా తేది	30 సెప్టెంబర్ 2018 (ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేదీ నుండి 180 రోజులు)
8.	ఇంట్రీమ్ తీర్మానపు ప్రొఫెషనల్‌గా చలాయిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు నమోదిత నంబరు	పేరు: దేవేంద్ర ప్రసాద్, రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-002/IP-N00436/2017-2018/11271
9.	బోర్డుతో నమోదమైన విధంగా ఇంట్రీమ్ తీర్మానపు ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: ఫ్లాట్ -1304, ఎ-వింగ్, రహేజ రిడ్జివుడ్, నెస్కో దగ్గర, గుర్గావ్ (తూర్పు), ముంబయి సిటీ, మహారాష్ట్ర-400063. ఇ-మెయిల్:dp195709.@gmail.com
10.	వరుస సంఖ్య 9లో ఇచ్చిన వాటి నుంచి ఏదైనా తేడా ఉన్నట్లయితే, ఇంట్రీమ్ తీర్మానపు ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కోసం వినియోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్.	క్లెయిములపై అన్ని సంప్రదింపులు కొరకు చిరునామా: బిడిఓ రీస్ట్రక్చరింగ్ అడ్వైజరీ ఎల్ఎల్‌పి నెంబర్లు 201 మరియు 202, 2వ అంతస్తు, మన్‌భూమ్ జడే టవర్స్, ఎంసిహెచ్ నెం.6-3-1090/ఎ/12 మరియు 13, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. ఇ-మెయిల్: **irp.eastcoast@bdo.in**
11.	క్లెయిములు దాఖలు చేయుటకు చివరి తేది:	18 ఏప్రిల్, 2018

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా order No.CP(IB)No.22/7/HDB/2018 మరియు No.CP(IB)No.23/7/HDB/2018 తేది 3 ఏప్రిల్ 2018 ప్రకారం ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌పై కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ తీర్మానం విధానం ప్రారంభించుటకు హైదరాబాద్ వద్దగల గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) వారు ఆదేశించినారు మరియు ప్రతిని సిద్ధం చేసారు మరియు 4 ఏప్రిల్ 2018న తెలియపర్చింది. ఐటమ్ 10కి ఎదురుగా పేర్కొనిన చిరునామా వద్దకు ఇంట్రీమ్ తీర్మానపు ప్రొఫెషనల్‌కి 18 ఏప్రిల్ 2018న లేదా ముందుగా వారియొక్క క్లయిములు యొక్క సాక్ష్యాధారాలు ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్లు దాఖలు చేయుటకు ఇందుమూలముగా కోరడమైనది.

2016 ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకర్పట్సీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తి కోసం ఇన్‌సాల్వెన్సీ తీర్మానపు విధానం) రెగ్యులేషన్స్‌లోని చాప్టరు-IV ప్రకారం క్లయిములు యొక్క సాక్ష్యాధారాలు దాఖలు చేయవలెను. క్లయిముల యొక్క డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలు సహకారముతోను మరియు దిగువ నిర్దిష్టపరిచిన నిర్దేశించిన ఫారముల ద్వారా క్లయిములయొక్క సాక్ష్యాధారాలు దాఖలు చేయవలెను.

1. ఫారం-బి: పనివారలు మరియు ఉద్యోగులు తప్ప నిర్వహణ క్రెడిటార్లచే క్లయిము
2. ఫారం-సి: ఫైనాన్షియల్ క్రెడిటార్లచే క్లయిము
3. ఫారం-డి: పనివారలు లేదా ఉద్యోగులుచే క్లయిము
4. ఫారం-ఇ: ఉద్యోగులు మరియు పనివారలు యొక్క అధీకృత ప్రతినిధిచే క్లయిము
5. ఫారము-ఎఫ్: క్రెడిటార్లచే క్లయిము (ఫైనాన్షియల్ క్రెడిటార్లు మరియు ఆపరేషనల్ క్రెడిటార్లు కాకుండా)

2016 ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకర్పట్సీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తులు కోసం ఇన్‌సాల్వెన్సీ తీర్మానపు విధానం) నియమావళులు యొక్క www.ibbi.gov.in అను వెబ్‌సైట్ నుండి పై పేర్కొనిన ఫారములు డౌన్‌లోడు చేసుకోవచ్చును.

ఫైనాన్షియల్ క్రెడిటార్లు వారియొక్క క్లయిములు సాక్ష్యాధారాలు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను మరియు క్లయిము చేయనివారుగా పెట్టబడును. అనగా వారలు కార్పొరేట్ అప్పుదారుకి సంబంధం లేని పార్టీ పనిమనిషి (పనిమనుషులు) మరియు ఉద్యోగి (ఉద్యోగులు) కలుపుకుని నిర్వహణ క్రెడిటార్లు స్వయంగా, తపాలాద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా క్లయిములు యొక్క సాక్ష్యాధారాలు దాఖలు చేయవచ్చును. అధికరణ 33 కింద కార్పొరేట్ అప్పుదారు యొక్క లిక్విడేషన్ కోసం ఉత్తర్వు జారీ అయింది లేదా అధికరణ 31లోని ఉప అధికరం (1) కింద తీర్మానపు ప్లాను బెంచ్ ఆమోదించేవరకు లేదా కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ విధానం పూర్తయ్యేవరకు పై ఉత్తర్వు తెలియజేసిన తేదీ నుంచి అమలుకు ఐబిసి యొక్క అధికరణ 4 కింద సదరు కార్పొరేట్ అప్పుదారుపై చర్య, రికవరీ, అన్నిరకాల సూట్స్ సందర్భముగా నిషేధించుటకు మారటోరియం (నీతి) ఆజ్ఞాపించింది అదియు ఏది ముందైతే అదే.

క్లయిముల తప్పుడు సాక్ష్యాధారాలు లేదా తప్పుడు దారికి తీసుకెళ్లే సాక్ష్యాధారాలు దాఖలు చేసినట్లయితే పెనాల్టీలు ఆకర్షించును.

తేది: 6 ఏప్రిల్ 2018
స్థలం ముంబయి

సం/-
దేవేంద్రప్రసాద్
ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
ఇంట్రీమ్ తీర్మానపు ప్రొఫెషనల్
IBBI/IPA-002/IP-N00436/2017-2018/11271

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.04/2018-19/E.E-IVA/D.B/GVMC, Dt:06-04-2018

స్వచ్ఛ ఆంధ్ర

01. Number of Works	:	25 Nos	
02. Value of Works	:	Rs.1,31,58,640.00	
03. Down Loading Starting Date	:	07-04-2018 @	5.00 PM
04. Down Loading End Date	:	21-04-2018 @	3.00 PM
05. Last date for submission of bids	:	21-04-2018 @	4.00 PM
06. Technical bid Opening Date	:	21-04-2018 @	5.00 PM

Note: For any other details required in respect of above tender notice, please contact **E.E-IV** before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.

For **COMMISSIONER**

స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

ఆంధ్రాబ్యాంక్

(భారత ప్రభుత్వరంగ సంస్థ)
ఎ.యూ. క్యాంపస్ బ్రాంచి, సిరిపురం, విశాఖపట్నం,
ఫోన్ : 0891-2546748

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్. 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) కింద దిగువ సంతకందారు **ఆంధ్రాబ్యాంకు** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూల్ 3 తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) కింద లభించిన అధికారాలను వినియోగించుకుంటూ **ఋణగ్రహీత : శ్రీ చక్కిరాల సుధాకర్ రావు, చక్కిరాల ఉషారాణి** గారిని కోరుతూ నోటీసులో తెలిపిన బకాయి **రూ.13,13,452.8పై (అక్షరాలా పదమూడు లక్షల పదమూడు వేల నాలుగు వందల యాభై రెండు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే)** సదరు నోటీసును స్వీకరించిన తేది నుండి అరవై రోజుల లోపు చెల్లించవలసినదిగా **తేది.02.01.2018న డిమాండు నోటీసును** జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.03.04.2018న** దిగువ సంతకందారు **స్వాధీనత** తీసుకున్నారని తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకోనుటకు గల సమయం గురించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిబంధనలను పరిశీలించవలెను.

ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవిలు ఐనా ఋణగ్రహీతలు బ్యాంకునకు బకాయిపడిన మొత్తాలు, అప్పటి వరకు గల వడ్డీ మరియు ఖర్చులు అన్నీ కలిపి **ఆంధ్రాబ్యాంకు, ఎ.యూ క్యాంపస్ బ్రాంచి, విశాఖపట్నం** వారి ఛార్జ్‌కు లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు

విశాఖపట్నం, ఆర్ఆర్‌విపురం, వేపగుంట బాలాజీ గార్డెన్స్‌లో 14-13/138 నాల్గవ అంతస్తు సాయి ప్రియ హైట్స్, సింహాద్రి బ్లాక్‌లోని ఫ్లాట్.నెం.ఇ-3 సుమారు విస్తీర్ణం "972" చ॥అడుగులతో గల నివాస భూమి & భవనం ఆస్తి **హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : ఉమ్మడి వరండా, **దక్షిణం** : ఓపెన్ స్పేస్.

తేది : 06.04.2018
ప్రదేశం : విశాఖపట్నం

సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ఆంధ్రాబ్యాంక్, విశాఖపట్నం.

PUBLIC NOTICE

This is to inform below mentioned customers of M/s.Automotive Manufacturers Private Limited, that their vehicle has been lying at our workshop since last more than 3 years for want of consent for carrying out accident repairs and some of the vehicle kept ready after carrying the repairs. In spite of repeated reminder and request made by the company, you have neither given your consent to carry out the repairs nor have taken back your vehicle by paying pending due amount and the vehicle are lying at our workshop occupying valuable productive space. As per the terms and condition under the job card in the event of your failure to take back your vehicle you are liable to pay demurrage charges. The demurrage charges payable by you are mentioned in the column mentioned below this is therefore calling upon the below mentioned esteemed customers of the company to pay the bill amount and demurrage charges and take away their respective vehicles within a period of 7 days from the date of this publication, on your failure to do so we shall be constrained to conduct a public auction on your vehicle as it is condition for recovery of the bill amount and demurrage charges. Please note that we shall not be held responsible for any consequences after expiry of 7 days period.

Sl. No.	Vehicle Regn. No.	Model	Jobcard No. & Date	Customer Name & Address	Finance Company	Bill Amount	Demurrage charges in Amount
1	AP30J5363	BOLERO SLE	1112-340 27-04-2011	**M. Simachalam** Jogulu Koduru Village, Pathapatnam, Srikakulam-532222	UNION BANK OF INDIA	43181	429579
2	AP5TV1656	SCORPIO LX	1112-2809 24-10-2011	**T Lalitha, W/o Venkateswar Rao,** 3rd Ward, Sivapuram Vill, Narasipatnam Mo, Visakhapatnam Dt., AP-531116	SRIRAM CITY UNION FINANCE LTD	240393	345327
3	TN45P8435	BOLERO	1112-5277 11-02-2012	**Infonet** 30-82-24/1, Kanithi Colony, Vaddlapudi,Visakhapatnam-530026	NO	95650	356301
4	AP31TB6448	MAXIMO MINI VAN	1112-5743 03-03-2012	**Mr. Munikoti Ram Babu S/o Mr. Suryam** 44-34-53/A, Nandagiri Nagar, R T C Palam, Akkayyapalem, Visakhapatnam, AP-530016	MAHINDRA & MAHINDRA FIN SER LTD	111420	377364
5	AP31X2708	SCORPIO	1112-5824 08-03-2012	**Mr. V Durga Rao S/o Polayya Suryabagh** 3rd Line Visakhapatnam.530001	HDFC BANK LTD	88950	361788
6	AP16AM1541	SCORPIO	1112-6247 30-3-2012	**Ch. Rama Rao** Chokkapu Veedhi, Ramabhadrapuram, Vizangaram, AP-531202	SRIRAM CITY UNION FINANCE LTD	31854	345327
7	AP31TB7540	MAHINDRA MAXIMO	1213-3200 07/08/2012	**P Narasimha Patrudu,** MIG-50, Vuda Colony, Chinamusidi Wada, Pendurthy, Visakhapatnam-531173	L&T FINANCE LTD	44777	297714
8	AP31TA6982	MAXXIMO	1213-5939 12-12-2012	**M/s. Alok Enterprises** D.no:28-11-27/3 Suryabagh, Visakapatnam-530001	STATE BANK OF INDIA	20380	297714
9	AP30C5859	SCORPIO LX	1213-2977, 1415-3182 02-01-2013	**Mr.Shasidhar, Darmana Motors,** Gajuwaka, Visakhapatnam-530017	NO	77574	192930
10	AP31TV3858	LOGAN	1213-6571 25-01-2013	**Mr. D. Thamas** 49-42-15, Chinnavuru, Sinkavanipalem Akkayyapalem,VSP-530016	SUNDARAM FINANCE LTD	117070	308688
11	AP31BH4444	XYLO	1213-8019 18-3-2013	**N Sivasankara Rao** 21-24/15,Viman Nagar Old Airport Road, Vizag-530009	HINDHUJA LAYLAND FINANCE LTD	224439	291873
12	AP31TC64	MAXXIMO MINIVAN	1314-1667 15-6-2013	**M. Raghu Rama Chandrababu S/o Naryanarao** D.No:1-23 Anakapally, Vizag	NO	25030	286386
13	AP31TA7526	MAXXIMO	1213-7247, 1314-4611 19-12-2013	**K. Gangaraju** 12-537, Near ZPH School Gandhinagar Ariloka, Visakapatnam - 530040	MAHINDRA & MAHINDRA FINSER LTD	46357	318246
14	AP31TA8963	MAXXIMO	1314-5306, 1415-1812 14-02-2014	**Mr.N. Prasad,** D.No:44-5-3, Ganesh Nagar, Thatichetlapalam, Visakhapatnam-530016	Shriram transport Finance Co Ltd.	38011	192399
15	AP31TC2312	BOLERO PICKUP	1415-844, 1415-1949, 1415-1759 09-06-2014	**Mr.S. Ganga Raju,** S/o Adinarayana, 10-11-38, Kuhchayeeshi, Annakapalli, Vizag,andra Pradesh-530001	Shriram transport Finance Co Ltd.	246817	222135
16	AP30X4304	BOLERO MAXI TRUCK	1415-1111, 1415-1883, 1415-1519 30-6-2014	**M/s. Sri Durga Self Help Group,** muvvala Jutti , Id Peta, Nuvvala Revu, Vajrapu Kothuru, Srikakulam-532222	NO	189953	222135
17	AP31CH1177	QUANTO	1415-1852 02-09-2014	**Mr.I. Janadhana Rao, S/o Sambha Murthi,** D No -8-190/1, Gana Babu Nagar, Arilova, Vizag, AP-530040	MAHINDRA & MAHINDRA FINSER LTD	79720	215763
18	AP35W1775	MAXIMO MINI VAN	1213-2829 23-7-2012	**Mr. Nadipena Dhana Laxmi** Door No.27-6-19, Dasannapeta, Vizianagaram 531202	MAHINDRA & MAHINDRA FINSER LTD	0	352230
19	AP30W7707	MAXIMO MINIVAN	1213-4427 03-10-2012	**Mr. Bongu. Anadha Rao, S/o Narayana,** Baba Nagar, Rajam, Srikakulam Pin Code-532001	Shriram transport Finance Co Ltd.	0	339486
20	AP35W1682	MAXIMO MINI VAN	1314-2512 26-7-2013	**Mr. Botcha Nata Raju** 3-93, Padda Veedhi, Bobbili, Vizianagaram-532555	MAHINDRA & MAHINDRA FINSER LTD	0	287094
21	AP5TT2666	SCORPIO	1415-836 07-6-2014	**Mr.P. Amen Raju,** Flat No:227,Rama Rao Pet, Alli Puram, Vizag and Mr.T. Ganga Dhar - 530017	NO	0	231162
22	AP35W6171	MINIVAN	1415-2366 20-10-2014	**Mr.J. Kantha Rao,** 1-180, Mantragola, GL Puram, Vijayanagaram Dist	CHOLAMANDALAM INVST & FIN CO LTD.	0	207267
23	AP31TV3495	VERITO	1415-2474 28-10-2014	**M/s SSSR Cab Company Ltd.,** C/o. B Sravathi, 38-30-270/1/1, Hussain Nagar, Marripalam, Vizag-534001	MAHINDRA & MAHINDRA FINSER LTD	0	205851
24	AP31TB7954	GENIO	1415-2539 01-11-2014	**M/s. Anjana Constructions,** Door No:87,I.H.colony, Ramakrishna Puram, Visakhapatanam-530011	SUNDARAM FINANCE LTD	0	205143
25	OR02AD8080	BOLERO	1213-4023 14-9-2012	**M/s. Ajantha Goods Pvt Ltd.** Plot No:13, Satya Nagar, Bhubaneswar, Orissa-751007	NO	18720	340194
26	OR02BQ5345	BOLERO XL	1213-5305 07-11-2012	**M/s. Artha Tatwa Consultancy Pvt Ltd.** Unit 3, Kharavela Nagar, Bhubaneswar Orrisa-751001	NO	0	333291

GANU & COMPANY ADVOCATES
Sunil B Ganu / Ashish Kale

201,202,3-5-874/A,Vipanchi Estate,
Hyderguda, Hyderabad-500 029.